## రోహిణి నక్షత్రము

రోహిణి నక్షత్రము నాలుగు పాదములు వృషభ రాశి యందు ఉండును.

(భాగ - లిప్తలు) పేరునందు మొదటి అక్షరము వుండవలసినది.

మొదటి పాదము : 10 . 00 నుంచి 13. 20 - ఓ

రెండవ పాదము : 13. 20 నుంచి 16. 40 - వా

మూడవ పాదము: 16. 40 నుంచి 20. 00 - వీ

నాలుగవ పాదము : 20. 00 నుంచి 23. 20 - వూ

1. జనన సమయమున దశాధిపతి : చంద్ర (10 సంవత్సరములు)
2. గణము : మనుష్య
3. నాడి : అంత్య
4. యోని : సర్పం
5. రజ్జు : కంఠం
6. నక్షత్రము: అపసవ్య
7. జాతి : స్త్రీ
8. నక్షత్ర రాశ్యాధిపతి : శుక్ర
9. స్థితి: శ్లేష్మ
10. జపసంఖ్య : 10, 000
11. నవధాన్యాలు: బియ్యము
12. నక్షత్రాధిపతి : బ్రహ్మ
13. త్యాజ్యము : 40ఘడియలు అనగా 16-00 గంటలు
14. ముఖము : ఊర్ధ్వ
15. ఇష్ట దేవత : పార్వతి
16. అదృష్ట నక్షత్రము: ధనిష్ఠ
17. వ్యతిరేక నక్షత్రము: మూల
18. వేధ నక్షత్రములు : మఖ, స్వాతి
19. దరించ వలసిన రుద్రాక్ష: ద్విముఖి

sakalapoojalu

20. అదృష్ట దిశ: తూర్పు

21. అదృష్ట వారము : శనివారము

22. అదృష్ట రంగు: ఆకుపచ్చ

23. దరించ వలసిన ఉంగరపు రాయి : ఇంద్రనీలము

24. వర్ణం : శూద్ర

25. శుభ నక్షత్రములు: విశాఖ, జ్యేష్ట, ధనిష్ఠ, పూర్వాభాద్ర, కృత్తిక, ఆశ్లేష రేవతి

27. అశుభ నక్షత్రములు: అశ్విని, భరణి, ఆరుద్ర, మఖ, పుబ్బ, మూలం ఉత్తరాషాడ, పూర్వాషాడ

## రోహిణి నక్షత్రమున వివిధ పాదములందు జన్మించిన దోషములు

1, 2, 4 పాదములలో జన్మించిన వారికి దోషము లేదు. 3వ పాదములో పురుష జనమైన శిశువునకు, తండ్రికిని, స్త్రీ జనమైన శిశువునకు, తల్లికి దొశము. కృత్తిక నక్షత్రమున జన్మించిన వారికి మంచి ముఖ వర్చస్సు, న్యాయ శాస్త్రము తెలిసిన వాడు, సమర్ధుడు, గంభీర స్వభావము, ప్రజాపాలకుడు అభిమాని అగును. వయస్సు గడచిన కొద్ది భాగ్యవంతుడు అగును. వీరి సంతానము అదృష్ట వంతులు అగుదురు. గూడ మనస్సు గలవారు, రహస్య వర్తులుగా వుందురు. భాగస్వామికి వశులై వుందురు.సంఘములో గౌరవ మర్యాదలు పొందుదురు. శత్రు వర్గము ఎక్కువగా ఉన్నను జీవితములో ధైర్యముగా ముందుకు వెళ్ళుదురు. సూక్ష్మ బుద్ధి కలవారు. భోజన ప్రియులు, వేదాంత పురాణము లందు నమ్మకము తక్కువ, స్త్రీలు అయినచో తక్కువగా మాట్లా డుదురు ఒంటరి స్వభావము గలవారు, ఇతరులతో చనువు తక్కువ. స్త్రీలు మంచి కీర్తివంతురాలు, తేజోవతి, కోపము అధికము, శ్లేష్మ తత్వ శరీరము, గంభీర్య వంతురాలు, అభిమాన వతురాలు అగును.

ఈ నక్షత్రము నందు జన్మించిన వారికి హొమ శాంతి, నక్షత్ర జపం, దానము, ముఖావలోకనము జరిపించా వలెను. ఈ నక్షత్రమున పుట్టిన వారికి ఇదే నక్షత్రము వారితో వివాహము పనికి రాదు. కృత్తిక నక్షత్రము నందు జన్మించిన స్త్రీకి ఆశ్లేష విశాఖ యందు జన్మించిన పురుషునితో వివాహము కూడదు. ఈ నక్షత్రము పార్శ్వనాడి అయినాను వివాహమందు దోషము లేదు.